ఎంపి రేవంత్ రెడ్డిని కలిసిన సర్పంచ్‌లు

బొంరాస్‌పేట్,ఆగస్టు21 ప్రభాతవార్త ః తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు,ఎంపి రేవంత్‌రెడ్డిని హైదరా బాద్‌లోని అయన నివాసంలో బొంరా స్‌పేట్ మండల పరిధిలోని సర్పంచ్‌లు మర్యా దపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ కార్యక్ర మంలో మహంతీపూర్ గ్రామసర్పంచ్ మహిపా ల్, అడ్వకేట్ సంతోష్ కుమార్, లింగన్‌పల్లి సర్పంచ్ కాశప్ప, కొత్తూర్ సర్పంచ్ మహేందర్, బోట్లోనితాండ సర్పంచ్ మేఘ్య నాయక్, శంక ర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన సర్పంచ్‌లు

రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శం

రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు శాబాద్ దర్శన్

మొయినాబాద్ అగస్టు 21, ప్రభాతవార్త : రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శమని కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు శాబాద్ దర్శన్ అన్నారు. దేశంలో ఐటి రంగాన్ని ప్రవేశపెట్టి ఈ రోజు దేశంలో టెక్నాలజితో అభివృద్ధి చెందిందంటే ఆరోజు రాజీవ్ గాంధీ ముందు చూపేనన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలో నాంపల్లి మండలం సింగ్ కాసాల గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మొయినాబాద్ మండలానికి చెందిన శాబాద్ దర్శన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు మరవలేనివని అన్నారు. రాజీవ్ గాంధీ నేటి యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర ఎస్సి విభాగం అధ్యక్షులు నాగరగిరి ప్రిమితం, నల్గోండ జిల్లా ఎస్సి విభిగం అధ్యక్షులు ఆదిమల్ల శంకర్, తది తరులు పాలొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి : కలెక్టర్ నిఖిల

రాకంచెర్లలో మొక్కలను నాటుతున్న కలెక్టర్ నిఖిల, ఎంపిపి మల్లేశం,సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య తదితరులు

పూడూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త : నాటిన మొక్కలను సంరక్షిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల పేర్కొన్నారు.స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ పంచాయతీ అనుబంధ గ్రామం రాకంచెర్లలో సామూ హిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీపీ మల్లేశం,స్థానిక సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్యలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 5 ఎకరాల స్థలంలో మినీ బృహత్ పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేసు కోవడం మంచి పరిణామమని,ఇక్కడ రెండువేల మొక్కలు నాటడం జరుగుతుందని వివరించారు.సుమారు మూడు వందల మందితో ఏక కాలంలో మొక్కలు నాటేందుకు జన సమీకరణ చేసిన సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్యను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేఘమాలగుప్తా,డీఆర్‌డీఓ కృష్ణన్, ఎంపీడీఓ ఉమాదేవి,ఎంపీఓ సుందర్,ఐకేపీ ఏపిఎం బందయ్య, ఏపీఓ రాములు,పలు గ్రామాల మహిళాలు,యువజన సంఘాలు, పలువురు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో మంత్రి సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 21, ప్రభాతవార్త : స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ కార్పోరేషన్ పరిధిలోని చందనం చెరువు వద్ద అతిపెద్ద జాతీయ జెండాను విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఎగురవేశారు. స్వాతంత్ర్యం సాధించి 75ఏళ్లు పూర్తవుతున్న సందర భంగా 75ఫీట్ల జాతీయ పతాకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలు, పోరాటాలు భవిష్యత్తు తరాలకు తెలిసేలా సీఎం కేసీఆర్ 15రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. మహాత్మాగాంధీ గురించి రేపటి భావి భారత పౌరులకు తెలియజేయాలని సీఎం కేసీఆర్ ఉచితంగా గాంధీజీ సినిమాను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 15రోజుల ఉత్సవాలకు విశేష స్పందన వచ్చిందని, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

నేడు ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ నిఖిల

వికారాబాద్, ఆగష్టు 21, ప్రభాతవార్త ః జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిఖిల ఆదివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు 75వ స్వాతంత్ర్య భారత వజ్రో త్సవాల్లో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, 22వ తేదీ సోమవారం వజ్రోత్సవ ముగిం పు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి దరఖాస్తులు అందిం చేందుకు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందులు పడవద్దని సూచించారు.

పీహెచ్‌సీ ఫార్మాసిస్టు అరవీంద్ సస్పెన్షన్

కొందుర్గు, ఆగస్టు 21, (ప్రభాతవార్త) : ఆసుపత్రికి వచ్చే రోగులకు మందులు ఇవ్వకూండా చెట్ల పొదల్లో పోసిన పార్మాసిస్టును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ విధుల నుంచి సస్పెన్షన్ చేసినట్లు తెల్సింది. కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్ట్‌గా విదులు నిర్వహిస్తున్న పి.ఆరవీంద్ గురువారం నాడు షాద్‌నగర్ వెళుతూ ప్రబుత్వం సరఫరా చేసిన మందులను మార్గ మధ్యలో గల గంపల చెరువు వద్ద నీటిలో పారబోసి పోయాడు. ఈ విషయం గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ కావటంతో శనివారం జిల్లా డీఎంఅండ్ హెచ్ఓ స్పందించి అరవీంద్‌ను విధుల నుంచి తప్పించి విచారణకు ఆదేశించినట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు స్తానిక వైద్యాధికారిణి అమృత జోసఫ్ తెలిపారు.

దళితుల ఆర్థిక ఎదుగుదలకే దళితబంధు

ఎమ్మెల్యే గుర్కజైపాల్‌యాదవ్

మెన్స్‌వేర్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గుర్క

ఆమనగల్లు, ఆగస్టు21, ప్రభాతవార్త: దళితులను ఆర్థిక స్వాలంభనగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేతంగా దళిత బంధు పథకం ప్రవేశపెట్టిందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. స్వయం కృషితో దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు దళితబంధు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమనగల్లు మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన పరమేశ్ దళితబంధు పథకం క్రింద ఎంపికైనారు. ఈసంధర్భంగా ఆయన మెన్స్‌వేర్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకోగా ఆదివారం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పిటిసి అనురాధపత్యనాయక్, డిసిసిబి డైరెక్టర్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరియాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన షాపును ప్రారంభించారు. ఈమేరకు ఆయన దళితబంధు పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిపై ప్రశంసల జల్లు కురిపించారు. టిఆర్ఎస్ హయాంలోనే దళితులకు న్యాయం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు దేశవ్యాప్తంగా కీర్తిస్తున్నాయన్నారు. దళితబంధు పథకం అమలుతో దళితులకు ఉపాధి అవకాశాలు రావడమే కాకుండా ఆర్థిక ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో గుత్తి బాలస్వామి, రూపం వెంకట్‌రెడ్డి, ఎనుముల రమేశ్, కమటం వెంకటయ్య, మల్లేశ్, పబ్బతి శ్రీను, జోగు వీరయ్య తదితరులు ఉన్నారు.

మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో పార్కులో మొక్క నాటుతున్న చైర్‌పర్సన్ పావని, కమీషనర్ వసంత

ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త: మున్సిపల్‌లోని పార్కులలో పూర్తిగా ఆకుపచ్చ వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తున్నామని చైర్‌పర్సన్ ఎం.పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 1వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్ బి1లోని పార్కు, 18వ వార్డులోని సుశాంత్‌నగర్ పార్కు స్థలంలో ఆదివారం మొక్కలు నాటారు. 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండుచోట్ల చైర్‌పర్సన్ పావని, కమీషనర్ వసంత, కౌన్సిలర్లు, సిబ్బంది వేలాదిగా మొక్కలు నాటి నీరు పోశారు. పట్టణంలోని సామాజిక స్థలాలు, ఖాళీస్థలాలు, చెరువులు, నర్సరీల్లో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 8వ విడత హరితహారం కార్యక్రమంలో 2 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మొక్కల సంరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అ ంజనేయులు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, మాజీ వార్డుసభ్యురాలు అండాలు, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, సిబ్బంది కుమార్, మారుతీ, శివ, హేమంత్, మహేందర్, మల్లేశ , యోగేశ్, రాకేశ్, నాయకులు అలపాటి మల్లికార్జునరావు, చంద్రశేఖర్, కన్యాకుమారీ, కార్మికులు పాల్గొన్నారు.

పార్కులో పచ్చదనం పెంపొందించేందుకు కృషి

మునుగోడు సభకు భారీగా తరలివెళ్లిన బిజెపి నాయకులు

మునుగోడు సభకు శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లిన బీజేపీ నాయకులు

షాద్‌నగర్, ఆగస్టు 21, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రం లో ఒక్కో నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగరవే స్తూ... టీఆర్ఎస్ పాలనకు చరమ గీతిక పాడే సమయం ఆసన్నమైందని, మునుగోడు ఉప ఎన్నికతో బీజేపీకి గెలుపు సూచికంగా మారబోతుందని బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు విష్ణువర్ధ న్‌రెడ్డిలు అన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మునుగోడులో నిర్వ హిస్తున్న భారీ బహిరంగ సభకు ఆదివారం షాద్‌నగర్ నుంచి శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు ట్రస్ట్ ఛైర్మన్ పాల మూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి అక్రమాల కుటుంబ పాలనకు స్వస్తి చెప్పడానికి, పార్టీప్రేనులకు మార్గ నిర్దేశం చేయడానికి బండి సంజయ్ ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు జాతీయ నాయకులు, కేంద్ర హోం మంత్రి అమితిషా హాజరై ప్రజల నుద్దేశించి మాట్లాడనున్నారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా అమిత సా ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నారని వారు తెలిపారు. రాబోయే మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని భారీ మేజార్టీతో గెలిపించి, టీఆర్ఎస్ పాలనకు చరమ గీతిక పాడుతామని వారు హెచ్చరించారు. అంతకముందు షాద్‌నగర్ ముఖ్యకూ డలీలో భారీగా బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకు న్నారు. బీజేపీ సభకు తరలివెళ్లిన వారిలో సీనియర్ నాయకుడు ఆశోక్‌గౌడ్, పటోళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మోహన్‌సింగ్‌నాయక్, శేరి విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంకనోళ్ల వెంకటేష్, బోయ కుర్మయ్య, లక్ష్మణ్‌గౌడ్, మాణిక్యం, బీజేపీ మండల అధ్యక్షుడు దొడల వెంకటేస్, శ్రీశైలం, విట్యాల నర్సింహా, దుస్కల్ నర్సింహా తదితర కార్యకర్తలు ఉన్నారు.

మేడ్చల్ నుంచి..

మేడ్చల్, ఆగస్టు 21. ప్రభాతవార్త ః ముగుగోడు సభకు మేడ్చల్ నుంచి బీజేపీ నాయకులు ఆదివారం ఎత్తున తరలివెళ్లారు. అందులో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి నుండి మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు నేతలు వాహనాల్లో తరలివెళ్లారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, నాయకులు మోహన్‌రెడ్డి, శివరాజ్, మధు, శ్రీధర్, విక్రం, కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, వినోద్, హన్మంత్, రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ నుంచి..

ఘట్‌కేసర్, ఆగష్టు 21, ప్రభాతవార్త: మునుగోడులో ఆదివారం జరిగిన బిజెపి అమిత్‌షా బహిరంగసభకు ఘట్‌కేసర్ నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయస్వామి దేవస్థాన ఆవరణ నుంచి ఆర్టీసి బస్సులు, కార్లలో మునుగోడుకు బయలుదేరి వెళ్లారు. భారత్‌మాతాకిజై, మోడీ, అమిత్‌షా నా యకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన కొమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి కేంద్రహోం మంత్రి అమిత్‌షా సమక్షంలో బిజెపిలో చేరగా ఉమ్మడి మండలం నుంచి ఆపార్టీ శ్రేణులు అక్కడికి తరలివెళ్లారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, మున్సిపల్, మండలశాఖ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, చలువాది ప్రవీణ్‌రావు, ప్రధానకార్యదర్శులు గుండ్ల రామతీర్థ, కొటగిరి ప్రభం జన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, రాష్ట్ర నాయకులు గుండ్ల అంజనే యులు, జిల్లా సభ్యులు సోమసాని రమేశ్, ఎదుగని శ్రీరాములు, సగ్గ మోహన్‌రావు, చుక్కల రవిశంకర్, ఉపసర్పంచ్ మాయ నరేశ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, వార్డుసభ్యులు మల్లేశ్, సాయిలు, నాయకులు ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, వీరేశ ం, నరేశ్, బిక్కునాయక్, రవీందర్‌రెడ్డి, చందుయాదవ్, సాయికుమార్, పవన్‌యాదవ్, చంద్రకాంత్, సాయికుమార్, సురేంద్ర, సుధాక ర్‌రెడ్డి, శివకృష్ణ, మహిపాల్‌రెడ్డి, బాలక్రిష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పూడూరు నుంచి..

గండ్లపోచంపల్లి నుండి మునుగోడు సభకు వెళ్లిన బీజేపీ నేతలు

పూడూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త : వచ్చే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ మంత్రి, బీజేపీ నాయకుడు ఏ చెంద్రశేఖర్ ధీమా వ్యక్తం చేశారు. మునుగోడులో నిర్వహించే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహి రంగసభ సందర్భంగా వికారాబాద్ జిల్లా పరిధిలోని పరిగి, వికారాబాద్ తదితర అసెంబ్లీ నియోజక వర్గాలనుండి వెళ్లే బీజేపీ శ్రేణుల వాహనాల ర్యాలీని ఆదివారం పూడూరు మండలం పరిధి లోని మన్నేగూడ చౌరస్తాలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులో జరుగనున్న ఉప ఎన్నికల కోసం నిర్వహించే బహిరంగ సభకు స్వచ్ఛందంగా తరళి వస్తున్న జనమే నిదర్శనమని వివరించారు.ఈ కార్యక్రమంలో పూడూరు మండల పార్టీ అధ్యక్షుడు జాజుల అనీల్,రాష్ట్ర,జిల్లా పార్టీ నాయకు లు కెంకటయ్య,కిరణ్,శివరాజ్,రాము యాదవ్,క్రిష్ణారెడ్డి, కన్నయ్య, పలువురు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు సభ వాహనానికి కొబ్బకాయ కొట్టిన దృశ్యం

మున్సిపల్ శివారెడ్డిగూడ నుంచి మునుగోడుకు బస్సుల్లో వెళ్తున్న ఎంపిపి, బిజెపి నాయకులు

జాతీయ రహదారిపై వరుసగా 9 కార్లు ఢీ

ఒకదానికి ఒకటి ఢీకొన్న కార్లు

షాద్‌నగర్, ఆగస్టు 21, (ప్రభాతవార్త) : జాతీయ రహదారి ఎన్.హెచ్.44 షాద్‌నగర్ బైపాస్‌లోని రసోయ్ హోటల్ సమీపంలో ఆదివారం మధ్యా హ్నం వరుసగా 9 కార్లు ఒకదానికి ఒకటి ఢీకొ న్నాయి. దీంతో కార్ల ముందుభాగాలు పూర్తి ధ్వస మైపోయ్యాయి. ముందు కారులో ఉన్న డ్రైవర్ ఒక్క సారిగా బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న 9 కార్లు ఢీకొట్టుకున్నాయి. దీంతో కొద్ది సేపు జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది.

ఈ నెల 25న రంగారెడ్డి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభం

మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త : నూతనంగా నిర్మించిన రంగారెడ్డి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఈనెల 25వ తేదిన మధ్యా హ్నం 12గంటలకు రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి వెల్ల డించారు. సీఎం పర్యటన సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలివచ్చే అవకాశం ఉందని, అందుకు అనుకూలంగా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్.. వ్యక్తి దుర్మరణం

శామీర్‌పేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

బొమ్మరాసిపేట్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందారు. ఆదివారం ఉదయం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామ సమీపంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. అలియాబాద్ వైపు నుంచి బొమ్మరాసిపేట్ వైపునకు బైక్ వెళ్తుండగ జగ్గంగూడ వైపునకు వెళ్తున్న టిప్పర్ ఆ బైక్‌ను ఢీ కొనటంతో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి మృతిచెందారు. శామీర్‌పేట పోలీసుల, సంబంధితుల. స్థానికుల కథనం ప్రకారం అలియాబాద్‌కు గత ఇరవై ఏళ్ల క్రితం విజయనగరం నుంచి బతుకుదెరువు కోసం ఎస్‌కె అజీజ్ (45) అనే వ్యక్తి భార్య చాంద్‌భీ, కుమారుడు మున్నాతో వచ్చి అలియాబాద్‌లో భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే గత ఆరు నెలల నుంచి అజీజ్ వెల్డింగ్ పని కోసం బీబీనగర్ నిత్యం ఉదయం బైక్‌పై వెళ్లి తిరిగి సాయంత్రం వస్తున్నారని అన్నారు. అయితే ఆదివారం ఉదయం 8గంటల సమయంలో అలియాబాద్ నుంచి బీబీనగర్ వెళ్లటానికి బైక్‌పై బయలు దేరి బొమ్మరాసిపేట్ గ్రామ సమీపంలోకి చేరుకుంటున్న సమయంలో ఎదురుగా జగ్గంగూడ వెళ్లటానికి వస్తున్న టిప్పర్ (లారీ) బొమ్మరాసిపేట్ సమీపంలో ఉన్న టిఎంఆర్ వెంఫర్ వరకు చేరుకోగా మలుపు వద్ద అతివేగంగా, అజాగ్రత్తగ టిప్పర్ వస్తూ బైక్‌ను ఢీకొనటంతో బైక్ నడుపుతున్న అజీజ్‌ను టిప్పర్ ఢీకొని తలకు తీవ్రగాయం కావటంతో అతను అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని మృతుని భార్యకు సమాచారం అందించగ వెంటనే భార్య,కుమారుడు సంఘటన స్థలానికి చేరుకున్నారు. టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తగ, అతివేగంగా వస్తూ బైక్‌ను ఢీ కొనటం వల్లనే నా భర్త మృతిచెందారని మృతుని భార్య, కుమారుడు రోధిస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. ఇంటి నుంచి వెళ్లిన అరగంటలోపే ఈ ప్రమాదం జరిగిందని వారు కలతచెందారు. టిప్పర్ డ్రైవర్‌పై, దానిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను వారు కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చూరికి తరలించారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టిప్పర్ లారీ కింద పడి మృతి చెందిన అజీజ్

మల్లయ్య చెరువుకట్టకు ఆనుకునిఉన్న అడవి దృశ్యం

పులి సంచరిస్తుంది .. తస్మాత్ జాగ్రత్త..!

- ఊరికి దగ్గర్లో కారడవి

- భయం గుప్పిట్లో రంగాపూర్ గ్రామస్థులు

నందిగామ, ఆగస్టు 21, ప్రభాతవార్త సంచనాలకు మారుపేరైన రంగాపూర్ శివారులోని ప్రాంతాల్లో పులి సంచరిస్తుందన్న వుకార్లు షీకార్లు కొట్టడంతో ఈ ప్రాంత వాసులు అనుక్షణం భయం గుప్పిట్లో గడుపుతున్నారు. సలే ్వంద్రిగూడ గ్రామానికి చెందిన నాగుల శేఖర్ అనే ప్యాసింజర్ ఆటోడ్రై వర్‌కు గురువారం అర్థరాత్రి మల్లయ్య చెరువు కల్లర్టు వద్ద అగుపించింది. ఊరికి ఆనుకుని మల్లయ్య చెరువు పక్కనే చెరువుకట్టను ఆనుకుని అడవిని తలపించే పిచ్చిమొక్కలు, కాకులు సైతం దూరనంతగా ఎవుగా పెరగ డంతో అనేక రకాల వణ్యప్రాణులకు ఆనుకుని పచ్చని వ్యవసాయ పంట పొలాలు రియల్ ఎస్టేట్ భూములు ఉన్నాయి. ఇదిలా ఉంటే శనివారం సాయంత్రం ఆర్ఎంస్టీల్ శివారు ప్రాంతంలో కార్మికులకు పులి అగుపిం చిందని భయంతో వారు పరుగులు తీసినట్లు స్థానిక ప్రజలు భయాం దోళలను వ్యక్తం చేస్తున్నారు. మేకగూడ శివారు వ్యవసాయ భూముల్లో సైతం ఈ పులి సంచరిస్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ క్షణాన ముప్పువాటిల్లుతుందోనని భయం నీడన గడుపుతున్నారు. అధికా రులు, ప్రజాప్రతినిధులు యుద్ధప్రాతిపదికన వణ్య ప్రాణులకు నెలవైన పిచ్చిమొక్కలను తొలగించి ప్రజల భయాన్ని తొలగించాలని కోరుతు న్నారు.

అడవి ఒడిలో అంబురామేశ్వరుడు

నేటి నుంచి తట్టెపల్లి అంబురామన్న జాతర

పోలీసుల భారీ బందోబస్తు

ముస్తాబైన అంబురామన్న దేవాలయం (అంతర్చిత్రం)లో కొలువుదీరిన అంబురామేశ్వరుడు

పెద్దేముల్, ఆగస్టు 21, ప్రభాతవార్త: శ్రావణమాసం ప్రారంభం నుంచి ముగింపు వరకు భక్తులతో కిటకిటలాడుతు,తెలంగాణ,కర్ణాటక సరిహద్దులోని దట్టమైన అటవీ ప్రాంతంలో ప్రశాంతమైన వాతవరణంలో సకల జనుల కోర్కెలు తీర్చే కొంగు బంగారమై వెలిసిన అంబురామేశ్వరుడు పెద్దే ముల్ మండల పరిధిలోని తట్టెపల్లి ప్రాంతంలో కొలువై ఉన్నాడు. శ్రావణమాసం చివరి సోమవారం(నేడు) నిర్వహించే అంబురామన్న జాతరకు తెలంగాణలోని వికారాబాద్, మెదక్, రంగారెడ్డి,హైద్రాబాద్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రంలోని కుంచారం, బీదర్,సేడెం,చించోలి గుల్బర్గా తదితర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భక్తుల దర్శనం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రావణమాసం నెల రోజుల పాటు నియమనిష్టలతో చేపట్టిన దీక్షలను స్వామివారిని దర్శించిన అనంతరం విరమింపజేస్తారు. ఇక్కడ లభించే ఐదాకుల పుండికూరకు ఎంతో ప్రత్యేకత ఉంది.ఆలయ ప్రాంగణంలో ఉన్న గుట్టల మధ్య నుంచి వస్తు న్న జలధార ఇక్కడి ప్రత్యేకత. జాతర సందర్భంగా ఎలాంటి అవాం చనీయమైన సంఘటనలు జరుగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపారు. ఆలయ ప్రాంగణం లో మద్యం విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతరకు విచ్చేసే భక్తులకు మంచినీటి సౌకర్యం,కోవిడ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ కమిటి చైర్మెన్ వీరేశం, ప్రధాన కార్యదర్శి శంకర్‌లు తెలిపారు. భక్తులు తప్పనిసరి మాస్కులు ధరించి ఆలయ కమిటి సభ్యులకు సహకరించాలని కోరారు. అడవి ఒడిలో వెలసి న అంబురామేశ్వరుడిని దర్శించి స్వామి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

ఔషధ మొక్కలతో ప్రయోజనాలేన్నో..

మొయినాబాద్ ఆగస్టు 21, ప్రభాతవార్త : నేడు ఔషద మొక్కలను నాటితే రేపటి భవిష్యత్‌కు బంగారు భవిష్యత్ ఇస్తున్నట్లే అని చేవెళ్ల ఎమ్మేల్యే కాలే యాదయ్య అన్నారు, ఔషద మొక్కలను నాటి వాటిని కాపాడితే వాటి ద్వార ప్రజల ఆయు ఆరోగ్యాలు మెరుగుపడుతాయని ఎమ్మేల్సి వాని దేవి అన్నారు, ఆదివారం మండలంలోని తోల్కట్ట గ్రామంలో గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా మాజి ప్రధాని పివి నర్సింహరావు మోడిసిన్ గార్డన్‌లో ఔషధ హరితహర కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా ఎమ్మేల్యే యాదయ్య, ఎమ్మేల్సి వానిదేవి హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవి ష్యత్ లో భావితరాలకు కలుషితంలేని వాతవరణం ఇవ్వాలంటే నేడు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు, నిత్యం పెరుగుతున్న అభివృ ద్ధి పేరుతో చెట్లు నరుకుతున్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం గ్రీన్ చాలెంజ్‌లో ముందుందన్నారు, మొక్కలను నాటడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపి నక్షతం జేపంత్, ఎంపీడీవో సంధ్య, తోల్కట్ట సర్పంచ్ శ్రీనివాస్, అంజయ్య గౌడ్ టీఆర్ఎస్ నాయకులు తధితరులు పాల్గొన్నారు.

కాటమయ్యస్వామికి ఎమ్మెల్యే పూజలు

ఆమనగల్లు, ఆగస్టు21, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని కంఠమేశ్వరస్వామి దేవాలయంలో కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ కాటమయ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం గౌడ సమాజం బోనాల ఉత్సవాల సంధర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సమాజం ఆహ్వానం మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ స్థానిక అధికార పార్టీ నేతలతో కలిసి ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు చుక్క అల్లాజిగౌడ్, చుక్క నిరంజన్‌గౌడ్, పాల రవి, గుండ్రాతి కుమార్‌గౌడ్, పల్లె నారాయణగౌడ్‌లు ఎమ్మెల్యేకు మార్యదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట అధికార పార్టీ నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, మాజీ ఎస్సి,ఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబర్ పత్యనాయక్, గుత్తి బాలస్వామి తదితరులు ఉన్నారు.

ఎస్సీ బాలుర వసతిగృహం సందర్శన

కంగ్టి, ఆగస్టు 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో ఆదివారం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మధ్యాహ్న భోజన సమయంలో స్థానిక సర్పంచ్ గడ్డం మనోహర్‌రావు, ఎంపీటీసీ శ్రీకాంత్ సందర్శించారు. వండిన వంటకాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వసతిగృహాన్ని పరిశ్రుభంగా ఉంచుకోవాలని, విద్యార్థులు మంచిగా చదువులు చదివి, క్రీడాలలో కూడా పాల్గొని ఉన్నతమైన శ్రేణికి ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

రాజబొల్లారం తండాలో మొక్కలు నాటుతున్న ఎంపిపి. జడ్పిటీసీ, సర్పంచ్ తదితరులు

మొక్కలను నాటుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ

విశ్వనాథ్‌పూర్‌లో సర్పంచి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న గ్రామస్థులు

కొనసాగుతున్న స్వాతంత్ర్య వజ్రోత్సవాలు

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు..విజేతలకు బహుమతులు

మేడ్చల్, ఆగస్టు 21. ప్రభాతవార్త ః స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని కండ్లకోయలో ముగ్గుల పోటీలు నిర్వయించి మొక్కలు నాటారు, కండ్లకోయలోని మున్సిపల్ 9వ, 10వ వార్డుల్లో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పోటీల్లో విజేతలుగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, కౌన్సిలర్ హంస రాణి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణాగౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు
పాల్గొన్నారు.

రాజబొల్లారం తండాలో...

మేడ్చల్, ఆగస్టు 21. ప్రభాతవార్త ః స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం తండాలో సర్పంచ్ మంగ్యా నాయక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటీసీ శైలజ విజయనందరెడ్డి సర్పంచ్‌తో కలిసి గ్రామంలో మొక్కలు నాటారు, అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ 5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ 3 వేలు, తృతీయ బహుమతిగా రూ 2 వేలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమాదేవి, ఎంపిటిసి అంకిత రివి నాయక్, ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలి

షాద్‌నగర్, ఆగస్టు 21, (ప్రభాతవార్త) : భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని ఎప్పటి కప్పుడు సంరక్షించాలని కేశంపేట మండల ఎంపీపీ రవీందర్‌యాదవ్, జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం 75వ స్వం తత్ర వజ్రోత్సవాల్లో భాగంగా కేశంపేట మండలం సంగెం గ్రామంలో సర్పంచి రేణుక జంగయ్యల ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కేశంపేట ఎంపీపీప రవీందర్‌యాదవ్, జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌లు హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు కనీసం 6 మొక్కలైన నాటి వాటిని కాపాడాలని, అప్పుడే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించగలమని వారు సూచించారు. ఇప్పటికే దేశంలో అధిక శాతం పొల్యూషన్ ఏర్పాడి మానవజాతి మనుగడకే ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొందని, రాబోయే తరాలకు ఆ ముప్పు వాటిల్లకుండా ఇప్పటినుంచే మొక్కలను నాటే కార్యక్రమాలు చేపట్టాలని వారు పేర్కొన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొనే మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ హరిత హారం కార్యక్రమాన్ని చేపట్టారని, రాష్ట్ర వ్యాప్తంగా హరితహారంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతున్నారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో కేటీఆర్ మార్గదర్శకంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు, ఆగస్టు 21, (ప్రభాతవార్త) : స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కారించుకొని ఉమ్మడి మండలాల్లో భారీగా ప్రజలు భాగస్వామ్యంతో ప్రజాప్రతినిధులు కలిసి మొక్కలు నాటారు. గత రెండు రోజులుగా కొందుర్గు, చౌదరిగూడెం మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామస్తులు రోడుడకు ఇరువైపుల మొక్కలు నాటారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డాక్టర్ ఆంజనేయులు, మహేష్‌బాబు, ఎంపీఓలు లాలాయ్య, విజయ్‌కుమార్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

మేడ్చల్, ఆగస్టు 21. ప్రభాతవార్త ః స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటిలోని 1వ, 2వ, 3వ వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పోషించాలని ఈ సందర్భంగా చైర్ పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సఫీఉల్లా, కౌన్సిలర్లు దేవరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, నాయకులు శ్రవణ్‌కుమార్ గుప్త, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ , సిబ్బంది పాల్గొన్నారు.

శామీర్‌పేటలో..

శామీర్‌పేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగ వన మహోత్సవ కార్యక్రమాన్ని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఆదివారం నిర్వహించారు. దీనిలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, కమిషనర్, వైస్‌చైర్మన్, పలువురు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొని మొక్కలను నాటారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రాంగణంలో వనమహోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు పెద్ద ఎత్తున పలువురు నాటారు. మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలను సుమారు 15రోజుల పాటు ఘనంగ విజయవంతంగ జరుపుకున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొని కార్యక్రమంలో అందరు ఉత్సాహంగ పాల్గొనటం జరిగిందని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ జైతురామ్‌నాయక్, సంబంధిత అధికారులు, బిల్‌కలెక్టర్లు, శానిటేషన్, హరితహారం సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో మొక్కలు నాటి నీరు పోస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి

వన మహోత్సవంలో మొక్కలు నాటిన చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, ప్రజాప్రతినిధులు,అధికారులు, సిబ్బంది

ఇంటింటికీ త్రివర్ణ పతాకాల పంపిణీ

-భద్రపరచాల్సిన అంశాలపైన ప్రజలకు అవగాహన ఎక్కడ?

-ప్రతి ఇంటిపైన జాతీయ పతాకాల ఎగురవేత

-ప్రజలు జాగ్రత్తలు పాటించాలి ఎస్ నయుమోద్దీన్

జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ(ఫైల్)

బొంరాస్‌పేట్,ఆగస్టు21ప్రభాతవార్త ః 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 8 నుండి 22 వ తేది వరకు వారం రోజులపాటు స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లక్షల సంఖ్యలో ప్రజలు తమ ఇండ్లపై ఎగురవేయడం జరిగింది. జాతీయ పతాకాన్ని చాలా గౌరవప్రదంగా చూసుకోవాలి, ఎగురవేయడంలో ప్లాగ్ కోడ్‌ను తప్పకుండా పాటించాలి. వజ్రోత్సవాలు ముగిసిన తర్వత జాతీయ పతా కాలను నిబంధనలకు అనుగుణంగా అగౌరపరచకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, జాగ్రత్తగా భద్రపరచాల్సిన అంశాలపైప్రజలకు అవగాహన కల్పిం చవలసిన అవసరం ఉంది.

ఇంట్టిపై ఎగురుతున్న జెండా

జాతీయ పతాకాల పరిరక్షణ బాధ్యతలపై వెలువడని మార్గదర్శకాలు

మండల స్థాయిలో అధికారులు ప్రతి గ్రామపంచాయతీ సర్పంచ్,కార్యదర్శుల ద్వార జాతీయ పతాకాలను పంపిణీ చేశారు.వారు పంపిణీ చేసిన పతాకాలను గ్రామంలోని ఇంటింటికి తిరిగి ఇంటి యాజమానులకు అందించి వారు ప్రతి ఇంటిపై ఎగురవేయించారు.కానీ వాటిని భద్రపరచాల్సిన అంశాలపై ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పించక పోవడంతో ప్రజలు జాతీయ పతాకాల విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే,ఈ విషయంలో ఘనంగా నిర్వహించున్న వేడుకల పేరుతో జాతీయ పతాకానికి అగౌరవపరిచినట్లేనని పలువురు వ్యాఖ్యనిస్తున్నారు. జాతీయ పతాకాలకు సంబంధించి ఇంకా ఎలాంటి మార్గదర్శకాల ప్రభుత్వం విడుదల చేయలేదు.

జాతీయ పతాకాన్ని అగౌరవపరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

జాతీయ పతాకాన్ని ఎవ్వరైన ఏమాత్రం అగౌరవపరచిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు,శిక్షలు ఉంటాయి కాబట్టి పరిరక్షించాల్సిన బాధ్యత కూడా జెండాను ఎగురవేసిన వారిపైన ఉంటుంది.జాతీయ పతాకాలను ఎగురవేసిన ప్రతి పౌరుడు,సంబంధిత సంస్థలు,అధికారులు,ప్రజలు అందరు కూడా బాధ్యతయుతంగా ఉండాల్సిన అవసరముంది.

ప్రజలు జాతీయ పతాకాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి ః ఎస్ఐ

భారతదేశ 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రజలు ప్రతి ఇంటిపై,వీధులు,పాఠశాలలు, పబ్లిక్ ప్లేస్‌లు,వ్యక్తిగత వాహనాలపై జాతీయ పతాకాలను ఎగురవేయడం జరిగిందన్నారు.వాటి విషయంలో ప్రజలు జాతీయ పతాకానికి గౌరవానికి భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అయన అన్నారు.

రెవణ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన

ఝరాసంగం, ఆగస్టు 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామంలో శ్రీరేవణ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో గణేష్‌పాటిల్ అనితమ్మ దంప తులు ప్రత్యే పూజలు, స్వామివారికి రుద్రాభిషేకం, అన్నదానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మాతృశ్రీ శివలీలమ్మ, గ్రామ సర్పంచ్ బస్వరాజ్‌పాటిల్, ఎంపిటిసి శంకర్‌పాటిల్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి, గ్రామ పెద్దలు నాగేష్‌పాటిల్, హనుమంత్‌రెడ్డి, సంగమేశ్వర్, పండరి పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న మాజీ సర్పంచ్ వెంకటేశ్ తదితరులు

బహుజనులు రాజ్యాధికారం కోసం ఏకం కావాలి

-సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళులు

ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త: దళిత బహుజనులు ఏకమై పోరాడుతే రాజ్యాధికారం సాధించవచ్చని సర్దార్ పాపన్న నిరూపించాడని ఎన్ఎఫ్‌సీనగర్ మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివార ం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 71వ వారం నిత్యపూల కార్యక్రమం నిర్వహించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ టిఆర్ఎస్‌పార్టీ ఉపాధ్యక్షులు-మాజీ వెంకటేశ్ ఎం.వెంకటేశ్ ముదిరాజ్ విచ్చేసి అండేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. బీసీలు సామాజికంగా, ఆర్థికంగా రాణించడానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం, రిజర్వేషన్లే దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈసందర్భంగా బహుజనుల బంధువు సర్దార్ సర్వాయి పాపన్న 372వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించి యన సేవలను కొనియాడారు. మొగలాయిల రాచరిక పాలనకు వ్యతిరేకంగా పాపన్న పోరాడి గొల్కొండ, భువనగిరి కోటలను పాలించాడని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు బర్ల రాధాకృష్ణ, బర్ల హరిశంకర్, నరేశ్, నర్సింహ్మ, చందు, నర్సింగ్‌రావు, అనిల్‌కుమార్, గణేశ్, రూపేష్‌కుమార్, అంజనేయులు, దాసు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

చెట్లతోనే కాలుష్య నివారణ : సర్పంచ్

దోమ,ఆగస్టు 21, ప్రభాతవార్త

చెట్ల పెంపకంతోనే కాలుష్యనివారణ జరుగుతుందని దోమ సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు.ఆదివారంనాడు దోమ మండల కేంద్రములోని కస్తూరిబాగాందీ బాలికల పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకంలో పాల్గొన్నారు. ఈసందర్భముగ వారు మాట్లాడుతూ చెట్ల ద్వారానే మనుగడ సాధ్యమని సూచించారు. ప్రతి గ్రామములో మొక్కల పెంపకం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకురావాలని తెలిపారు. ప్రభుత్వం హరితహరంతో బాగంగా ప్రతి గ్రామములో నర్సరీలో మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. విరివిగా మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు. ప్రతి మొక్కకు బయో పిన్సింగ్ చేయాలని ఫీల్డ్‌అసిస్టెంట్లకు సూచించారు.ఈ కార్యక్రమములో ఉపస రంచ్ గోపాల్‌గౌడ్,గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లయాదయ్య, పాఠశాల అద్యాపకులు గీత,ఫీల్డ్‌అసిస్టెంట్లు రాములు,నర్సిములు పాల్గొన్నారు.

స్వామి వారికి భక్తులు అభిషేకలు

ఝరాసంగం, ఆగస్టు 21, ప్రభాతవార్త: దక్షిణా కాశీగా పెరుగాంచిన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వరాలయంలో శ్రామణ మాసం చివరి ఆదివారం కావడంతో భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్రాల భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిలాడాయి. ఉదయం నుండే భక్తులు దైవ దర్శనం కోసం క్యూ కట్టి స్వామి వారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకు న్నారు. అభిషేక మండపంలో భక్తులు నిండిపోయారు. కల్బుర్గికి చెందిన భక్తులు ఆలయానికి వెండి కనుకలు అందజేశారు. ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ శ్రామణ చివరి సోమ వారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు.

గండ్లపోచంపల్లి నుండి మునుగోడు సభకు వెళ్లిన బీజేపీ నేతలు

మునుగోడు సభకు తరలివెళ్లిన బీజేపీ నేతలు

మేడ్చల్, ఆగస్టు 21. ప్రభాతవార్త ః ముగుగోడు సభకు మేడ్చల్ నుంచి బీజేపీ నాయకులు ఆదివారం ఎత్తున తరలివెళ్లారు. అందులో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి నుండి మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు నేతలు వాహనాల్లో తరలివెళ్లారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, నాయకులు మోహన్‌రెడ్డి, శివరాజ్, మధు, శ్రీధర్, విక్రం, కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, వినోద్, హన్మంత్, రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎంపీపీ

కొత్తూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త : కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా, విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, హరిత దంపతులు పాల్గొన్నారు. ఆలయాల పూజా కార్యక్రమాలు ఎంపీపీ పర్యవేక్షణలో అంగరంగ వైభోవంగా ఊరేగింపు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. మల్లాపూర్ గ్రామంలో పున:నిర్మాణం చేపట్టిన దేవాలయాలు శ్రీశ్రీశ్రీ జడల మైసమ్మ, పోచమ్మ, భవానిమాత, సూర్యచంద్రుల ఆలయాల విగ్రహాప్రతిష్టాపన ఆదివారం, సోమవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈకార్యక్రమాలు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. మల్లాపూ ర్‌లో పండుగ వాతావరణం నెలకొల్పిందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.... మల్లాపూర్‌లో జరిగే విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. అమ్మవారుల కృపకు పాత్రులు కావాలని ఎంపీపీ సూచించారు. జడల మైసమ్మ, పోచమ్మ, భ

ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అద్దంకి దయాకర్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

యాచారం, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఆదివారం టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్‌కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలంటే దేవాలయాల పునర్నిర్మానం చాలా అవసరమన్నారు. ఆలయాల నిర్మాణంతో సంబంధిత సామాజికవర్గంలో విభేదాలు తొలగి ఐక్యత పెంపొందుతుందన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానవ మనుగడకు సార్థకత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భూపతి దాసు, మరాఠీ గణేష్, భూపతి రామకృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కబేళాకు తరలిస్తున్న పశువుల పట్టివేత

వాహనంలో కబేళాకు తరలిస్తున్న పశువులు

యాచారం, ఆగస్టు 21 ప్రభాతవార్త

అక్రమంగా కబేలాకు తరలిస్తున్న పశువులను, వాహనాన్ని ఆదివారం తెల్లవారుజామున స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు మహ్మద్ ఇమామ్ ఖురేషి, షేక్ మౌలాలిలు కోదాడ సంతలో కొనుగోలు చేసిన పశువులను అక్రమంగా కబేళాకు తరలిస్తుండగా హైద్రాబాద్ గోరక్షా సమితి సభ్యుడు ఓంసింగ్ రాజ్ పురోహిత్ ఇచ్చిన సమాచారం మేరకు సిబ్బంది పశువులను అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు కబేళాకు తరలిస్తున్న ఆరు ఆవులు, ఐదు ఎద్దులను, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాచారం, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో 11 కెవి మరమ్మత్తులు, విద్యుత్ ఫీడర్ మరమ్మత్తులు, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగింపు కార్యక్రమం చేపట్టినందున సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సందీప్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

జన్మాష్టమి విశిష్టత..శ్రీకృష్ణునికి పూజలు

-ఉత్సాహంగా ఉట్ల కార్యక్రమం

శ్రీకృష్ణాష్టమి పూజలో పాల్గొన్న స్థలదాతలు రాజా, భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

ఘట్‌కేసర్, ఆగష్టు 21, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ పట్టణంలోని యాదవ సంఘంలో శనివారం రాత్రి శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘాన్ని మామిడి తోరణాలు, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించి ఉత్సవాన్ని ఉత్సాహంగా జరిపారు. యాదవసంఘం అధ్యక్షులు వేల్పుల రామృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో స్థల దాతలు ఎస్‌బి.రాజా, ఎస్‌బి.భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌ఎర్సన్ పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్‌లు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా శ్రీకృష్ణ భగవాన్‌కి నైవేద్యం, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలకు విశిష్టత ఉందన్నారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి అంకం సురేశ్‌యాదవ్, సభ్యులు అంజనేయులు, సత్యనారాయణ, పొన్నయ్య, రాములు, కుమార్, వీరేందర్, రమేశ్, లక్ష్మణ్, నాగేశ్, మల్లేశ్, యాదగిరి, కృష్ణ, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో బోనాలు..జడ్పీచైర్మన్ పూజలు

వెంకటాపూర్‌లో పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

ఘట్‌కేసర్, ఆగష్టు 21, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. దుర్గమ్మ, పోచమ్మ అమ్మ వార్ల దేవాలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి విచ్చేసి పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా నిర్వహకులు ఆయనను శాలువాతో సన్మానించారు. గ్రామప్రజలు డప్పుశబ్దాల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నిరుడి గీతా శ్రీనివాస్, ఎంపిటిసి నిరుడి రామారావు, మాజీ సర్పంచ్ దేశం బాల్‌రాజ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు నిరుడి లింగం, మాజీ అధ్యక్షులు నిరుడి శంకర్, నాయకులు కుమార్, హరిబాబు, శంకర్ పాల్గొన్నారు.

విజయవంతంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

-ఉత్సాహ భరితంగా కొనసాగిన కార్యక్రమాలు
-పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు

ఫ్రీడమ్ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ నిఖిల, ఎస్పీ కోట్టిరెడ్డి, ఇతర ప్రముఖులు

వికారాబాద్, ఆగష్టు 21, ప్రభాతవార్త : భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు వికారాబాద్ జిల్లాలో ఈ నెల 9 నుంచి నేటి వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, రోహిత్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కాలె యాదయ్యలతో పాటు మండల స్థాయిలోని ఎంపీపీ, జడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్‌లు సైతం ఈ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. అధికారుల విషయానికి వస్తే.. జిల్లా కలెక్టర్ మొదలు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, క్రింది సిబ్బంది వరకు వజ్రోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతినిత్యం వృత్తిరిత్యా పని వత్తిడితో ఇబ్బంది పడే వారు సైతం ఈ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పలు క్రీడా పోటీలు, ఇతర కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ప్రశాంతను పొందినట్లు ఆనందం వ్యక్తం పరిచారు. వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా జరి గినా కార్యక్రమాలను ఒక సారి మననం చేసుకుందాం..

దాదాపు పక్షం రోజులు హుషారుగా కొనసాగిన వజ్రోత్సవ వేడుకలు.

ఈ నెల 9న స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణి కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డితో పాటు స్థానిక శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. జెండా పంపిణీతో ప్రతి ఇంట మువ్వన్నెల జెండా దర్శనమిచ్చింది. ఆగష్టు 10న వన మహోత్సవంలో భాగంగా గ్రామ గ్రామాన మొక్కలు నాటడం.. ఫ్రీడమ్ పార్కుల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిఖిల పాలొనగన్నారు. ఆగష్టు 11న జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ఫ్రీడమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అత్యధిక సంఖ్యలో విద్యార్థులు సైతం పాల్గొనడం జరిగింది. 12న రాఖీ దినోత్సవ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం రూపొందించిన దేశభక్తిని పెంపొందించే పలు చాత్రలు, డాక్యుమెంటరీలను జిల్లాలోని కేబుల్ చానళ్లలో ప్రసారం చేశారు. మహిళా గ్రూపు సభ్యులు, అంగన్‌వాడీలు జిల్లా కలెక్టర్‌కు రాఖీలు కట్టి కార్యక్రమం విజయవంతం చేశారు. 13వ తేదీన విద్యార్థులు, యువకులు, మహిళలు, సామాజిక వర్గాల భాగస్వామ్యంతో వజ్రోత్సవ ఫ్రీడమ్ ర్యాలీలు నిర్వహించారు. 14న సాంస్కృతిక సారథి కళాకారులచే నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 15న స్వాతంత్ర్య దినోత్సవం సంధ్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని పెంపొందించేలా ఉపన్యసించడం జరిగింది. 16న తెలంగాణ వ్యాప్తంగా ఏకకాలంలో సామూహిక జాతీయ గీతాలాపన, కవి సమ్ముళనాలు నిర్వహించారు. 17న రక్తదాన శిభిరాలు, 18న ఫ్రీడమ్ కప్ పేరుతో క్రీడల నిర్వహణ, 19న ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, అనాదాశ్రమాలు, శరణాలయాల్లో పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 20న దేశ బక్తిని, జాతీయ స్ఫూర్తిని ప్రకటించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు చురుకుగా పాల్గొన్నారు. 21న వన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

వజ్రోత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యావాదాలు : జిల్లా కలెక్టర్ నిఖిల

స్వాతంత్ర్య వజ్రోత్సవాలు విజయవంతం కావడంతో జిల్లా కలెక్టర్ నిఖిల ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 9 నుంచి 21 వరకు నిర్వహించిన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల్లో దేశ భక్తిని పెంపొందించేలా స్వతంత్ర్య సమరయోదుల త్యాగాలను తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వజ్రోత్సవ వేడుల్లో భాగస్వామ్యమైన ప్రజాప్రతినిధులు, అధికారులు, పౌరులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బోనాలు..గ్రామదేవతలకు పూజలు

ఘణాపూర్‌లో బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, ఆగష్టు 21, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో ఆదివారం బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవతలు పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ దేవాలయాలను రంగులు వేసి, మామిడి తోరణాలు, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. డప్పుశబ్దాలు, శివసత్తుల పూనకాల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నూతనంగా నిర్మించిన రేణుకాఎల్లమ్మ ఆలయంలో శనివారం రాత్రి ఘనంగా విగ్రహ ప్రతిష్ట నిర్వహించి ఉదయం కళ్యాణం జరిపించారు. భక్తులు ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక బోనంతో పాటు వడిబియ్యం, వస్త్రాలు సమర్పించుకున్నారు. బోనాల సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ సభ్యులు భక్తులకు స్వాగతం పలుకుతూ పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

నూతన ఆలయంలో ఎల్లమ్మతల్లిని దర్శించుకుంటున్న భక్తులు

సమాజ శ్రేయస్సే ధ్యేయం

అధ్యక్షుడు సుంకిని రాఘవేందర్‌రెడ్డి

అభినందన సభలో మాట్లాడుతున్న సుంకిని రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు21, ప్రభాతవార్త: సమాజ శ్రేయస్సే ధ్యేయంగా ఐక్యతా ఫౌండేషన్ సేవలు ముందుకు సాగుతాయని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకిని రాఘవేందర్‌రెడ్డి అన్నారు. పేదలకు అవసరమైన సేవలను అందించడమే కాకుండా గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆయన వివరించారు. వెల్దండ మండలం పలుగుతండాలో ఆదివారం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిని రాఘవేందర్‌రెడ్డి తన ప్రతినిధులతో కలిసి తండాలో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్థులు ఏర్పాటు చేసిన అభినందన సభలో సుంకిని పలు అభివృద్ధి కార్యక్రమాల సేవలకు శ్రీకారం చుట్టారు. తండాలోని హనుమాన్ దేవాలయ అభివృద్ధి పనులకు గాను రూ. 3లక్షలు విరాళం ప్రకటించారు. ప్రజలకు కోరిక నూతనంగా సిసి రోడ్లు నిర్మిస్తామని హామి ఇచ్చారు. కరతాళ ధ్వనుల మధ్య ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిని ప్రతి ఏడాది 5లక్షలు విరాళం ప్రకటించారు. ఈమేరకు ఏర్పాటు చేసిన అభినందన సభలో సుంకిని మాట్లాడుతూ మంచి పనులు చేసేందుకు పదవులు అక్కరలేదని, నిస్వార్థంతో సేవా నీరతిని అలవర్చుకుని పేదలకు అండగా నిలవాలన్నారు. పేదలకు మెరుగైన సేవలందించడమే ఐక్యతా ఫౌండేషన్ ఆశయంగా ఏర్పడిందన్నారు. దాదాపు దశాబ్దా కాలంగా ఫౌండేషన్ సేవలందిస్తుందని, ఈసేవలు ఏఒక్క ప్రాంతానికి పరిమితం కావని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తామని చెప్పారు. అనంతరం శెట్టిపల్లి గ్రామ యువకులు కలిసి గ్రామంలో జరగబోయే మొహరం ఉత్సవాలకు ఆహ్వానించారు. వీరి కోరిక మేరకు రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేయగా యువకులు సుంకిని రాఘవేందర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బక్యనాయక్, ఎంపిటిసి మోతిలాల్, పలుగుతండాలో ధర్మ, లాలు, కాశ్న, కేశ్య, నాను, పంతు, శ్రీను, మహేశ్, రాజేశ్, గోపాల్, నారాయణ, రవిందర్, చందు, రాములు, గాన్సిరామ్, గోప్య, శెట్టిపల్లి యువకులు సయ్యద్ రాష్టన్, సయ్యద్ షరీఫ్, సయ్యద్ షర్ఫి, డి. డినేష్, శ్రీకాంత్, మల్లేశ్, మహేశ్, కుమార్, శివ, సాయి తదితరులు ఉన్నారు.

బహుజనవాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిఎస్‌పి పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ న్యాయవాది సింగారం ఓంప్రకాష్

సమావేశంలో మాట్లాడుతున్న ఓంప్రకాష్

గుమ్మడిదల, ఆగస్టు 21, ప్రభాతవార్త:

మండలంలోని ఎంపిఆర్‌ఆర్ గార్డెన్‌లో బీఎస్పీ ఇన్‌ఛార్జ్ నీరుడి రమేష్ మండల కన్వీనర్ నీరుడి శివ సభాధ్యక్షతన ఏర్పాటుచేసిన బహుజన్ సమాజ్ పార్టీ విధి విధానాలను పాత కొత్త కార్యకర్తలకు తెలియజేసేందుకు నిర్వహించిన చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల సతీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా హాజరైన బీఎస్పీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి పటాన్‌చెరు నియోజకవర్గ ఇంఛార్జ్ సింగారం ఓంప్రకాష్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అంటే కొందరు ఒక వర్గానికి లేదంటే ఒక కులానికి మాత్రమే సబంధించిన పార్టీ అని అపార్థం తో ఉన్నారని దానికి కారణం ప్రజలకు పార్టీ విధి విధానాలు సిద్ధాంతాలు తెలియకపోవడం వల్లే అని ప్రజలలో ఉన్న అభిప్రాయాలను సమూలంగా తొల గించాలంటే వారికి బహుజన వాదం ఉద్దేశాన్ని అలాగే బహుజన సమాజ్ పార్టీ విధి విధానా లను క్షేత్రస్థాయిలో తెలియజేయ వలసిన బాధ్యత ప్రతి బీఎస్పీ నాయకుడు నుండి కార్యకర్తల వరకు ఉందని అభిప్రాయపడ్డారు. ఈ బాధ్యతను సాటి బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడిగా నియోజకవర్గ ప్రజల దృష్టికి తీసుకెళ్లి వారికి బహుజన వాదం గురించి అలాగే బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంతా లను తెలియజేసేందుకు నావంతు కృషి చేస్తానని పార్టీలో ఉన్న కార్యకర్తల నుండి నాయకుల వరకు పార్టీలోకి రాబోయే కార్యకర్తల నుండి నాయకుల వరకు సంపూర్ణ సహకారం అందిస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ వార్డు స్థాయి నుండి నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానం వరకు అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని ప్రతి ఓటరు పవ్రితమైన ఓటును అమ్ముకొని అపవిత్రం చేయొద్దని, ఓటుని అమ్ముకుంటే కన్న కూతురుని అమ్ముకున్నట్టే అని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల సతీష్ మాట్లాడుతూ బీఎస్పీ కొందరి పార్టీ కాదని ఇది అందరి పార్టీ అని పార్టీ బలోపేతానికి అందరం సంయుక్తంగా కలిసి పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిఎస్పీ జనరల్ సెక్రటరీ మామిడిపల్లి బాలయ్య, పి కృష్ణ, ఇంఛార్జ్ నీరుడి రమేష్, గుమ్మడిదల మండల కన్వీనర్ నీరుడి శివ, ఇంఛార్జ్ మండ అమీన్‌పూర్, మున్సిపల్ ప్రెసిడెంట్ కైతలపురం రాములు, అమీన్‌పూర్ మండల కన్వీనర్లు చంద్రశేఖర్, చిన్నగళ్ళ గిరిబాబు, బీఎస్పీ నాయకులు అంజయ్, విజయ్ గుమ్మడిదల బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయం

-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్‌రావు

సదాశివపేట. ఆగస్టు 21, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చేపట్టిన మూడవ విడత పాదయాత్రలో భాగంగా మునుగోడులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు బయలుదేరిన బిజెపి సదాశివపేట పట్టణ శాఖ ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్‌రావు జరిగే ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ డంకా మోగిస్తుందని టిఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కదని బిజెపి ప్రభంజనం సృష్టించబోతుందని తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు బయలుదేరిన కార్యకర్తలందరికి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణలో ప్రజలు టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపి వైపు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి బిజెపి ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలు కొరుకుంటున్నారని కావున కార్యకర్తలు ఇంకా ఉత్సాహంగా పనిచేస్తూ ప్రజలకు చేరువ అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు అంబదాస్, భవానిప్రసాద్‌యాదవ్, శివ, రవి, శివలింగ, శ్రీనివాస్, శ్రీశైలం, ఆంజనేయులు, నాగరాజు, సుధాకర్, రాజు, హరీష్, జగన్నాథ్‌రెడ్డి, అంజియాదవ్, అభిలాష్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

జిన్నారం, ఆగస్టు 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఊట్ల గ్రామం లో అనారోగ్యంతో అవస్థలు పడుతున్న ఇద్దరు వ్యక్తులకు టిఆర్ఎస్ నాయ కులు నీలం మధుముదిరాజ్ ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. గ్రామం లోని రాంనగర్ కాలనీలో కంటి చూపుతో అవస్థలు పడుతున్న గంగు శ్రీనివాస్‌కు రూ. 5వేలు, ఎస్సీ కాలనీకి చెందిన జంగంపేట బాలమ్మకు 5వేల రూపాయలను అందించారు. కొరివి దేవేందర్, మోత కృష్ణ చేతుల మీదుగా అభాగ్యులకు అందేలా చేశారు. కార్యక్రమంలో నాయకులు బొగురు సత్యనారాయణ, ఎంకరిగరి రవి, మంగంపేట పంబల గణేష్, పూజారి శ్రీనివాస్, కంచం భిక్షపతి, దాది రమేష్, నాడిమాంటి శ్రీనివాస్, రేవంత్, సుంకరి బోయిన మహేష్ ముదిరాజ్‌లు ఉన్నారు.

వేగంగా శ్రీ దత్తగిరి రాజగోపురం పనులు

ఝరాసంగం, ఆగస్టు 21, ప్రభాతవార్త: జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ రాజగోపురం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త హైద్రాబాద్ నిజాంపేటకు చెందిన కొలన్ భద్రారెడ్డి సహకారంతో రాజగోపురం పనులు నెల రోజుల్లోపే 90శాతం నిర్మాణపు పనులు పూర్తికావచ్చిందని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహా రాజ్ తెలిపారు. రాజగోపురం పనులు డిసెంబర్‌లో జరిగే దత్త జయంతి ఉత్సవాలనాటికి పనులు పూర్తికావచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలాఉండగా గతంలో దత్తగిరి మహారాజ్ స్వాగత తోరణం మాచ్నూర్ వద్ద కోలన్ భద్రారెడ్డి నిర్మించారు. రాజగోపురం నిర్మించడంతో ఆశ్రమానికి మరింత శోభాయమానంగా అవతరించనుంది శ్రీదత్తగిరి మహారాజ్ ఆశ్రమం.

బొమ్మారెడ్డిగూడెంలో యువకుల ర్యాలీ

చౌటకూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త: స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని బొమ్మరెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం యువకులు జాతీయ జండాలను చేతపట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని దేశానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్‌నాయక్, రాకేష్, ఆకేష్, ఆనంద్, సంతోష్, హరి, ఆదిత్య, సజ్జిత, అర్జున్, రవీందర్ నాయక్, ప్రవీణ్, అభిలాష్, భాష్య పాల్గొన్నారు.

మానవాళికి జీవనాధారం మొక్కలే

చిన్నశంకరంపేట,ఆగస్టు 21,ప్రభాతవార్త:

మానవాళికి జీవనాధారం మొక్కలే అని ఎంపీడీవో గణేష్ రెడ్డి అన్నారు. 75స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఆదివారం మండల పరిధి కామారం తండాలోని మిని బృహత్ ప్రకృతి వనంలో మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో వజ్రోత్సవాల్లో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు, మొత్తం 3285 మొక్కలను నాటినట్లు ఆయన వివరించారు. రోజు రోజుకీ తరగిపోతున్న వృక్ష సంపద కారణంగానే వాతవరణ సమతుల్యత దెబ్బ తింటుందని, మొక్కలను నాటితే ప్రకృతి వైపరిత్యాలను అరికట్టవచ్చని అన్నారు. మొక్కలను నాటగానే బాధ్యత అయిపోదని, అవి పెద్దగా అయ్యే వరకు సంరక్షణ బాధ్యత కూడ వారిదే అన్నారు. కార్యక్రమంలో ఎపీవో వెంకట సాయి గౌడ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇస్నాపూర్‌లో తిరంగ ర్యాలీ

పటాన్‌చెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త: స్వతంత్ర భారత వజ్రోత్సవా లను పురస్కరించుకుని ఆదివారం మండలంలోని ఇస్నాపూర్‌లో నిర్వహించిన తిరంగ ర్యాలీలో పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఇన్నాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు ర్యాలీని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాలిలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరువు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెలంగాణ భవన నిర్మాణ రంగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నారావు, టిఆర్ఎస్ నాయకులు నగేష్, సునీల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

25న 'ఛలో కమిషనరేట్'

పటాన్‌చెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ లందిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న చలో కమీషనరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వర్‌రావు తెలిపారు. ఆది వారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు ప్రస్తుతం 7వేల రూపాయలను అందిస్తున్నారని, జిఓ 60 ప్రకారం కార్మికులకు 15వేల 6వందల రూపాయలు అందిం చాలని డిమాండ్ చేశారు. జిఓ 60ని సిఐటియు పోరాటాలు చేసి సాధించు కున్నట్లు గుర్తు చేశ

జిహెచ్ఎంసీ పరిధిలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలు

డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాకలో మొక్కలు నాటుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, ఆగస్టు 21 (ప్రభాతవార్త): జిహెచ్ఎంసీ పరిధిలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నామని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా తార్నాక హనుమాన్‌నగర్ లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ జీహెఎంసీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోదుల గొప్పతనాన్ని అందరికి తెలిసేలా వజ్రోత్సవాలు జరుపుకుంటున్నామని చెప్పారు. జిహెచ్ఎంసీ పరిధిలో 4846 కాలనీల్లో మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 600 నర్సిరీలల్లో 195లక్షల సీడింగ్‌తో మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఆర్టికల్చర్ వింగ్ ఏఇ. సింధుజతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కను నాటాలి

మొక్కలకు నీటిని పడుతున్న కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, ఆగస్టు 21 (ప్రభాతవార్త): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి రాజ్యలక్ష్మీ నగర్ ఆదివారం మొక్కలను నాటిన కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సుమారు లక్ష మొక్కలను నాటి వాటిని సంరంక్షించే భాధ్యతను తీసుకున్నానన్నారు. అదే విధంగా కాలనీలు, బస్తీలలో ప్రతి ఇంటి ముందు ఒక మొక్కను నాటాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, మహిళలు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని మెరుగుపర్చుకోవాలి

యూసుఫ్‌గూడ, ఆగష్టు 21, ప్రభాతవార్త : యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూడకుండా వారి కాళ్ళపై వారిని నిలబడేలా సొంత వ్యాపారాలు చేసుకోవడం అభినందనీయమని ఎమ్ఏ గఫర్ పటేల్ అన్నారు. ఎర్రగడ్డలో ఏ 1టీ కంపెనీని ఆమె ప్రారంభించారు ఇందులో దాదాపు 44 రకాల టీ పొడులు అందుబాటులో ఉంటాయని నగరంలో ఇది 8వబ్రాంచుగా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. దీనికోసం ఈనెల 25వరకు ప్రతిరోజు లక్కీ డ్రా ఉంటుందని వినియోగదారులు ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు జట్కీ పటేల్, జాకీర్ పటేల్‌లు పేర్కొన్నారు.

పబ్లిక్‌గార్డెన్‌లోని శివాలయంలో పూజలు

పూజ పూజచేస్తున్న భజరంగ్‌సేనా సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

గన్‌ఫౌండ్రి, ఆగస్టు 21, ప్రభాతవార్త : శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం పబ్లిక్‌గార్డెన్‌లోని శివాలయంలో తెలంగాణ భజరంగ్‌సేనా, పాలభిషేకం తదితర పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, ప్రవీణ్‌దూబే, రాజేందర్ మహిళామోర్చ జనరల్ సెక్రటరీ రంజనీ, సూర్యశుక్లా, కృష్ణ, బాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రాగరాగిణి ఆధ్వర్యంలో 'గీత కదంబం'

చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త : రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'గీత కదంబం' కార్యక్రమం ఆ సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి. రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆర్టిసిక్రాస్‌రోడ్స్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రసిద్ధ కవి, నటులు, గాయకులు డాక్టర్ అక్కిరాజు సుందరా మకృష్ణ హాజరవగా ఈ సందర్భంగా గాయనీ గాయకులు ఎం.వి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి, గంటి విశాలాక్షి, కర్రా శ్రీనివాస్, కెఎన్‌వి.సుబ్రహ్మణ్యం తదితరులు అద్భుతంగా గానం చేశారు.

సికింద్రాబాద్ ఇంద్రానగర్, రాణిగంజ్‌లోని కట్టమైసమ్మ దేవాలయంలో బోనాల జాతరకు హాజరైన టిఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, ఆలయం అధ్యక్షుడు రాజేష్

మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలి: ఎమ్మెల్యే వివేకానంద

పేట్‌బషీరాబాద్, ఆగష్టు 21 (ప్రభాతవార్త) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని మీనాక్షి ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పాల్గొని కాలనీ పార్కులో మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమకు ఉన్న స్థలంలో ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. రోజు రోజు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి నియోజకవర్గంలో అధిక సంఖ్యలో మొక్కలను నాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్‌యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు సిద్ధిరాములు, నరేందర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, రాజేష్, మంజుల, కల్పన, కృష్ణప్రసాద్, మురళీకృష్ణ,ప్రహ్లాద్, బాను తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

గణపతి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సంలో పాల్గొన్న ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శాటిలైట్ టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేస్తున్న సైన్‌బోర్డు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం కాలనీలో పున:నిర్మాణం చేసిన గణపతి ఆలయంలో గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు సుధాకర్‌గౌడ్, నియోజకవర్గ టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్‌యాదవ్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, ప్రేమ్‌నాగ్, పుప్పాల నాగరాజు, విద్యాసాగర్‌రెడ్డి, నాయకులు కుంట సిద్ధిరాములు, కాలనీవాసులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకం అవసరం

వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు

మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ రోజాదేవి

వివేకానందనగర్ కాలనీ, ఆగస్టు 21, (ప్రభాతవార్త) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి ని పరిరక్షించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పేర్కొన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదేశాలతో డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ హనుమాన్ దేవాలయం సమీపంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ఆదివారం స్థానిక నాయకులు, జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ మొక్కలు నాటడం జీవితంలో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్ సూపర్వైజర్ ప్రియాంక, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, మునీశ్వరరావు, వెంకట్, ప్రకాష్, రాజశేఖర్, వెంకట్‌రావు, రాజుబాబు, ప్రవీణ్, వినయ్, నీలాంబర్‌రావు పాల్గొన్నారు.

రక్తదాతలకు పండ్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జీడిమెట్ల, ఆగష్టు 21 (ప్రభాతవార్త) : సోమవారం మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధి అపురూపకాలనీ కాపు సంఘం కమిటీ హాల్లో మెగాపవర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ రక్తదాన శిభిరంలో మెగా అభిమానులు రక్తాన్ని దానం చేసి మెగాస్టార్ పై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ రక్తదాతలకు పండ్లు, జ్యూస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్‌యాదవ్,సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, వాసు, రామకృష్ణారావు, కృష్ణమూర్తి, నరేందర్‌బాబు, సీతారం, శ్రీనివాస్, ఆదినారాయణ, యేసుబాబు, మురళి,నాని,రవి, లింగం తదితరులు పాల్గొన్నారు.

నిఖిల్‌యాదవ్‌కు సన్మానం



చెక్కు అందచేస్తున్న బోయిని వెంకటేష్‌యాదవ్ తదితరులు

బేగంబజార్, ఆగస్టు 21, ప్రభాతవార్త : అండర్-17 రెజ్లింగ్ ప్రపంచ చాంపియన్ షిప్ పోటిల్లో బ్రౌంజ్ మెడల్ సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన పిల్లన గోవిల నిఖిల్‌యాదవ్‌ను బాగ్యనగర్ శ్రీకృష్ణాజన్మాష్టమి ఉత్సవ సమితి ఆద్వర్యం లో ఘనంగా సన్మానించారు.ఇటలీలో జరిగిన రెజ్లింగ్ పోటిలో గెలుపుపొంది న నిఖిల్ యాదవ్‌ను భాగ్యనగర్ శ్రీకృష్ణాజన్మాష్టమి ఉత్సవ సమితి అధ్యక్షులు బోయిని వెంకటేష్‌యాదవ్ శాలువ కప్పి,51వేల రూపాయల చెక్కును ఉత్సవసమితి సభ్యులతో కలిసి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవసమితి ప్రతినిధులు సతీష్, రాజా, శ్రీశైలం, నీలందిలిప్‌యాదవ్, బోయిని కపిల్‌యాదవ్, ప్రవీణ్, హరీష్, బోయిని జశ్వంత్‌యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో వైభవంగా శ్యామ్ బాబా ఆర్జీ శోభా యాత్ర

చార్మినార్, ఆగష్టు 21, ప్రభాతవార్త : పాతబస్తీలో శ్యామ్ దివానే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్యాం బాబా ఆర్జీ శోభా యాత్ర అత్యంత వైభవంగా జరిగింది. గోషామహల్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.రాజాసింగ్ శోభాయా త్రను ప్రారంభించారు. చార్మినార్ శ్రీ మహాదేవ్ మందిరం నుంచి ప్రారంబమైన అర్జీ హమారీ మర్జీ తుమ్హారీ శోభా యాత్ర మహేంద్ర హిల్స్‌కు చేరుకుంది. చార్‌కమాన్‌లో అగ్రవాల్ కుంభమేళ బంధు అధ్యక్షులు పంకజ్ కుమార్ అగర్వాల్ శాభాయాత్రకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌దివానే చారిటబుల్ ట్రస్ట్ సలహాదారులు అరుణ్ డాకోతియా, చైర్మన్ రమాకాంత్ గోయల్, ట్రస్టీ ప్రవీన్ అగర్వాల్, కోశాధికారి రూపేష్ సింగానియాలు పాల్గొన్నారు.

శోభాయాత్రకు అగ్రవాల్ కుంభమేళ అధ్యక్షులు పంకజ్ కుమార్ స్వాగతం పలుకుతున్న దృశ్యం

స్వర్గీయ డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి జయంతుత్సవ సభ

చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త : యువభారతి, యువభారతి ఫౌండేషన్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి 93వ జయంతుత్సవ సభ ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో చేగొండి రామజోగయ్య 'చేగొండి కథాకదంబం'(2,3 బాగాలు) ఎర్రా ప్రగడ రామకృష్ణ 'నేర్పుగా జీవించడం ఎలా' గ్రంథాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సుప్రసిద్ధ సాహితీవేత్త డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య హాజరై ఈ గ్రంథాలను ఆవిష్కరించి ప్రసంగించారు. డాక్టర్ ఆచార్య ఫణీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలను ఎ.నాఏశ్వరరావు పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు స్వర్గీయ డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి పురస్కారాలను టి.ఉదయవర్లు, డాక్టర్ సంగనభట్ల నర్సయ్య, డాక్టర్ గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తిలకు అందించగా, డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య, స్వరాజ్యలక్ష్మి 'ధర్మనిధి' పురస్కారాలను ఎస్.వెంకటేశ్వరరావు, ఆచార్య వంగపల్లి విశ్వనాథం, ఎర్రాప్రగడ రామకృష్ణలకుఅందించి గౌరవించారు. 'నేర్పుగా జీవించడం ఎలా' తొలిప్రతిని శ్రీపతి కామేశ్వరికి అందించారు. ఈ కార్యక్రరమంలో నిర్వాహకులు జీడిగుంట వెంకటరావు, మలపాక పూర్ణచంద్రరావు, ఎ.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్, ఆగష్టు 21 (ప్రభాతవార్త) : చెట్ల కొమ్మల తొలగింపుకై 33/11 కేవీ మరమ్మత్తుల కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రశాంతిహిల్స్ సబ్‌స్టేషన్, లేక్‌వ్యూ కాలనీ ఫీడర్ పరిధిలోని 60ఫీట్ రోడ్డు, శివసాయి టెంపుల్, ఓల్డ్ విజేత సూపర్ మార్కెట్, పంచవటి ఏరియా,ఎన్టీఆర్ పార్కు పక్క ప్రాంతం,లేక్ వ్యూ కాలనీ ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం1గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదు. డాక్టర్స్ కాలనీ, మధురానగర్ ఫీడర్ల పరిధిలోని శిల్పా లే అవుట్, రోజా హౌసెస్,హిమగిరి, ఇన్‌కాయిస్ రోడ్డు, కాకతీయహిల్స్, కెనరా బ్యాంకు, కరాచి బేకరి, మోర్ సూపర్ మార్కెట్, రిలయన్స్ ట్రెండ్స్,ఆంధ్ర బ్యాంక్ వెనుకప్రాంతాలు, డాక్టర్స్‌కాలనీ, మిథిలా నగర్ రోడ్డు తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడుతుంది. కావున ప్రజలు సహకరించాలని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి - చైర్మన్ ఆకుల లలిత

వైద్యశిబిరంలో పాల్గొన్న ఆకుల లలిత, సౌత్ జోన్ అడిషనల్ డిసిపి ఆనంద్

చార్మినార్, ఆగష్టు 21, ప్రభాతవార్త : ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఉమెన్స్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆకుల లలిత అన్నారు. 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు సందర్భంగా ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌లో ఆదివారం పాతనగర మున్నూరు కాపు సంఘం ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలు వల్ల ప్రజలకు అన్ని విధాల ఉపయోగం కలుగుతుందని ఆమె తెలియజేశారు. దక్షిణ మండలం అడిషనల్ డిసిపి ఆనంద్ మాట్లాడుతూ పాతబస్తీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందిస్తున్నానని తెలిపారు. పాతబస్తీలోని పలు ప్రాంతాలకు చెందిన వందలాది మంది ప్రజలకు ఉచితంగా గుండె, డెంటల్, కంటి పరీక్షలతో పాటు షుగర్, టుడికో, ఇసిజి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాతనగర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి శివకుమార్, రాజేష్ మెడికల్ హాల్ ఎండి రామకృష్ణ, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు గుంటి మంజులు రాణి, తిరుపతి శ్రీనివాస్‌రావు, ప్రభాకర్‌రావుతో పాటు వైద్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

బేగంబజార్, ఆగస్టు 21, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రతాప్‌లు తెలిపారు. విద్యాశాఖలో కారుణ్య నియామకాలతోపాటు ప్రమోషన్లు పొందిన సందర్భంగా కేంద్ర సంఘం అధ్యక్షులు ఎం.రాజేందర్, ఆర్.ప్రతాప్‌లను శాలువ కప్పి టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేన్, ఉపాధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ ప్రతినిధులు ఎం.బాస్కర్, రవి, వెంకటేష్, బి.శ్రీనివాస్, రమేష్, కృష్ణ, పరమేశ్వర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

టిఎన్‌జిఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రతాప్‌లను సన్మానిస్తున్న దృశ్యం

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న నిజాంపేట మేయర్

పోచమ్మ తల్లిని దర్శించుకున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, ఆగష్టు 21 (ప్రభాతవార్త) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి ఇంద్రన్న కాలనీ పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం నిర్వహించిన భోనాల ఉత్సవానికి మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, చిట్ల దివాకర్, సీనియర్ నాయకుడు కాసాని వీరేష్ ముదిరాజ్, రామ్మోహన్‌రెడ్డి, సయ్యద్ సలీం, కృష్ణ, రమేష్, షకీల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్, కమిషనర్ వంశీకృష్ణలకు జర్నలిస్టు కాలనీ అధ్యక్షుడు ముక్కర్ల లాలయ్య వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు కాలనీ నుంచి శ్రీశ్రీశ్రీ చర్ల ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణం మరకు సీసీ రోడ్డు మంజూరైన రోడ్డు నిర్మాణానికి లత లేక్‌వ్యూ బిల్డింగ్ యజమానికి అడ్డుకుంటున్నారని తెలియజేశారు. అంతేకాకుండా శ్రీచైతన్య కళాశాల సమీపంలో లోతైన గుంత తీయడంతో ప్రమాదకరంగా మారింది. ఆ గుంత వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి కావున ప్రత్యేక శ్రద్ధ వహించి గుంతను మూసివేసి అమ్మవారి ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. అదే విధంగా గణేష్, బతుకమ్మ నిమజ్జనాలకు ప్రత్యేక ఘాట్లు నిర్మించాలని వినతి పత్రంలో విన్నవించారు. వినతి పత్రం అందించిన వారిలో కాలనీ కార్యదర్శి కె.వెంకట్ ఉన్నారు.

మునుగోడు ఎన్నికల అనంతరం కెసిఆర్ పతనం ఖాయం

మునుగోడుకు ర్యాలీగా బయలుదేరుతున్న యోగానంద్

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 21, (ప్రభాతవార్త) : మునుగోడు ఎన్నికల ఫలితాల అనంతరం టిఆర్ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్ పతనం ఖాయమని శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జ్ గజ్జల యోగానంద్ అన్నారు. మునుగోడులో ఆత్మగౌరవ సభకు చందానగర్ డివిజన్‌లోని గొల్లపల్లి రంగారెడ్డి గార్డెన్ నుండి శేరిలింగంపల్లి డివిజన్ చందానగర్ డివిజన్ నాయకులు కర్యాకర్తలతో కలిసి శేరిలింగంపల్లి అసెంబ్లీ, కంటెస్టెంట్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి ఆదివారం బయలుదేరారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ మునుగోడులో బిజెపి గెలుపు ఖారారు అయ్యిందని, కేంద్రమంత్రి అమిత్‌షా మునుగోడుకు వస్తున్నారన్న భయంతో ఒకరోజు ముందు మునుగోడులో సీఎం కెసిఆర్ నిర్వహించన సభలో సెంటిమెంట్ మాటలు మాట్లాడారన్నారు. ఎన్ని మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, ప్రధాని నరేంద్రమోడి నాయకత్వాన్ని బలపర్చేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. దుబ్బాక, హుజురాబాద్‌లో ఏం జరిగిందో మునుగోడులోను అదే జరుగుతుందని, టిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సభకు రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది గోవర్ధన్‌గౌడ్, బుచ్చిరెడ్డి, కాంచన కృష్ణ, రాజుశెట్టి కురుమ, గొల్లపల్లి రాంరెడ్డి, మహిపాల్‌రెడ్డి, మారం వెంకట్, బొబ్బ నవతారెడ్డి, రాకేష్‌దుబే, జి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుడి వ్యాఖ్యలు హాస్యాస్పదం

ఎమ్మెల్యే మైనంపల్లిపై అబాండాలు వేస్తే సహించేది లేదు

జిలానీకి భూమే లేదని ఎంహెచ్ఆర్ కాలనీ అసోసియేషన్ స్పష్టీకరణ

అల్వాల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త): కలలో కూడా ఊహించని విధంగా తమకు అండగా నిలిచి ఇళ్ళ స్థలాలను రక్షించిన వ్యక్తి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు అని ఎంహెచ్ఆర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. శనివారం అసోసియేషన్ ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు. తమ ఇంటి స్థలాను ఆక్రమించుకునే ప్రయత్నం చేసిన వ్యక్తి అజీజ్ జిలానీగా వారు పేర్కొన్నారు. ఆక్రమణలు నుంచి స్థలాలను రక్షించడంలో ఎమ్మెల్యే చూపిన చోరవ జీవితంలో మరిచి పోలేనిదని వివరించారు. తమకు చెందిన భూమిని ఎమ్మెల్యే అయన అనుచరులు ఆక్రమించుకున్నారని జిలానీ అరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిలానీకి పాకాలకుంట సర్వే నెంబర్లు 579, 578, 576తో సంబందం ఏమిటని ప్రశ్నించారు. ఆయనకు ఇక్కడ భూమే లేనప్పుడు హెంహెచ్ఆర్ కాలనీ గురించి మాట్లాడే హక్కు ఎక్కడదన్నారు. నాలుగు దశాబ్దాలు క్రితం నవ భారత్ కోఆపరేటీవ్ సొసైటీ నుంచి ఇంటి స్థలాలు కొనుగోలు చేశామని వివరించారు. అనంతరం యుఎల్‌సి పరిధిలోకి వచ్చాయన్నారు. కాలనీలోని ప్రతి ఒక ప్లాటుకు యుఎల్‌సి, ఎల్ఆర్ఎస్ అనుమతులు ఉన్న నేపథ్యంలోనే ప్రస్తుతం నిర్మాణాలకు అనుమతులు మంజూరు అవుతున్నాయని చెప్పారు. 2020 మార్చి నెలలో ప్లాట్లు అక్రమణకు ప్రయత్నాలు జరిగిన నేపథ్యంలో విషయం స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తెచ్చామన్నారు. తనకు ఉన్న పలుకుబడితో ఆక్రమణల నుంచి తమ ప్లాట్లును ఎమ్మెల్యే రక్షించారని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తమ కాలనీకి చెందిన వ్యవహారంలో ఎమ్మెల్యే పేరును జిలానీ తీసుకుని వస్తే పరువు నష్టం దావా వేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ్ రాజు, కోశాధికారి శ్యామ్‌సుందర్, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు ప్రణయ్, భాస్కర్ రెడ్డి ప్రతినిధులు సిబి లక్ష్మణ్ ఇతరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

మాజీ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 21, (ప్రభాతవార్త) : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా ఉండాలని కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి అన్నారు. గురువారం కెపిహెచ్‌బి కాలనీ రమ్మాగ్రౌండ్‌లో డాక్టర్ పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని పి.హెచ్.ఆర్ యూత్ రది, తోట రమేష్, పట్లోళ్ళ సాయినాథ్‌రెడ్డి, నరేష్